# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సాంఘికశాస్త్రం - మదింపు పత్రం తయారీకి సూచనలు

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు యూనిట్ / సంగ్రహణ మూల్యాంకన పత్రాన్ని తయారు చేయడానికి ముందుగా భారత్వ పట్టిక ఈ క్రింది విధంగా రూపొందించుకోవాలి. ఈ భారత్వ పట్టిక దాదాపుగా అన్ని మదింపు పత్రాలకు సమానంగా ఉండటం సమంజసంగా ఉంటుంది.

## భారత్వ పట్టిక - (యూనిట్ మదింపు పత్రం) :

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| I | భావనల అవగాహన | 37.5 శాతం | 3 |
| II | చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం | 12.5 శాతం | 1 |
| III | సమాచార నైపుణ్యాలు | 12.5 శాతం | 1 |
| IV | కారణ కారక సంబంధాలు | 12.5 శాతం | 1 |
| V | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | 12.5 శాతం | 1 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | 12.5 శాతం | 1 |
| | **మొత్తం** | **100 శాతం** | **8** |

## భారత్వ పట్టిక - 2 (సంగ్రహణాత్మక మదింపు) :

| క్ర.సం. | విద్యాప్రమాణాలు | భారత్వ శాతం | ప్రశ్నల సంఖ్య |
|---|---|---|---|
| I | భావనల అవగాహన | 37.0 శాతం | 5 |
| II | చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం | 7 శాతం | 1 |
| III | సమాచార నైపుణ్యాలు | 14 శాతం | 2 |
| IV | కారణ కారక సంబంధాలు | 21 శాతం | 3 |
| V | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | 14 శాతం | 2 |
| VI | ప్రశంస మరియు సున్నితత్వం | 7 శాతం | 1 |
| | **మొత్తం** | **100 శాతం** | **14** |

# విద్యా ప్రమాణాల ఆధారంగా మదింపు పత్రం తయారీ - సూచనలు

సాంఘికశాస్త్రంలో 6 విద్యా ప్రమాణాలను నిర్దేశించుకోవటం జరిగింది. వాటిని దృష్టిలో ఉంచుకొని తగినన్ని ప్రశ్నలను ఈ క్రింద తెలిపిన విధంగా రూపొందించుకోవాల్సి ఉంటుంది.

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 1 | భావనల అవగాహన | • ముఖ్య భావనలు<br>• పోలికలు, సంబంధాలు<br>• భేదాలు చెప్పడం<br>• వర్గీకరించడం<br>• వివరించడం<br>• ఉదాహరణలివ్వడం<br>• కారణాలు చెప్పడం<br>• ప్రాముఖ్యతను గుర్తించడం మొదలగునవి |
| 2 | ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం. (సాధ్యమైనంత వరకు పాఠ్యపుస్తకంలోని Case Study సంఘటన / సన్నివేశంలను ఎంచుకోవాలి.) | • Case Study ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం.<br>• సమాచారం ఆధారంగా వ్యాఖ్యానించడం<br>• ఒక అంశంపై సొంత అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం.<br>• చదివి తెలుసుకోవడం.<br>• జరిగిన దానిని వర్ణించి చెప్పడం<br>• విచక్షణ చూపడం<br>• క్రమానుగత మార్పులను పరిశీలించడం.<br>• ఆధారాలు, సాక్ష్యాల ద్వారా నాటి పరిస్థితులను అర్థం చేసుకోవడం.<br>• నిత్యజీవితంలో వినియోగాన్ని తెలపడం<br>• ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.<br>• సమగ్ర అవగాహనకు రావడం |

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 3 | సమాచార నైపుణ్యాలు (విద్యార్థులచే ఏదైనా ఒక ప్రాజెక్టు పనిని ముందుగానే నిర్వహింపజేసి ఉండాలి. దానికి సంబంధించిన గ్రేడును నమోదు చేయాలి. సమాచారాన్ని సేకరించి పట్టికలు, జాబితాలలో నమోదు చేయడం, ఇచ్చిన పట్టికను / సమాచారాన్ని విశ్లేషించి ప్రశ్నలకు జవాబులివ్వడం వంటివి కూడా ఇవ్వవచ్చు). | • సర్వేలు, ఇంటర్వ్యూలు మొదలైన వాని ద్వారా సమాచారాన్ని సేకరించడం.<br>• ఇచ్చిన సమాచారాన్ని విశ్లేషించడం.<br>• సర్వేలను సమర్థవంతంగా నిర్వహించడం.<br>• సందర్శనల నివేదికలను రూపొందించడం.<br>• సేకరించిన సమాచారం ఆధారంగా పరిస్థితులను అవగాహన చేసుకుని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం.<br>• పట్టికలు, జాబితాలు రూపొందించడం.<br>• నమూనాలు, పాటలు, నాణేలు, చిత్రాలు మొదలైన వానిని సేకరించడం.<br>• ప్రముఖ వ్యక్తుల గురించి సేకరించిన సమాచారం ఆధారంగా జీవిత చరిత్రలు తయారు చేయడం. |
| 4 | కారణ కారక సంబంధాలు | • ప్రశ్నించే విధానం<br>• సంబంధాలు గుర్తించడం.<br>• కారణాలను తెలుసుకోవడం, గుర్తించడం.<br>• అభిలషణీయ విలువలను ఆచరించడం.<br>• హేతుబద్ధమైన వాదనలు చేయగలగడం.<br>• సామాజిక, సమకాలీన అంశాలపై ప్రతిస్పందన<br>• ప్రభావాన్ని గుర్తించడం<br>• నిర్థారణకు రావడం. |
| 5 | మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన | • పటాన్ని గీయడం.<br>• పటాన్ని చదవడం.<br>• పటంలో గుర్తించడం<br>• చిత్రాలను అవగాహన చేసుకోవడం.<br>• చిత్తు పటాలు గీయడం.<br>• వాస్తవ దూరం పటంలో దూరం పట్ల అవగాహన |

| క్ర.సం. | విద్యాప్రమాణం | ప్రశ్నించే విధానం |
|---|---|---|
| 6 | ప్రశంస మరియు సున్నితత్వం | • విలువలను, ఆదర్శాలను పాటించడం.<br>• మానవత్వాన్ని చూపడం.<br>• సాంప్రదాయాలను గౌరవించడం.<br>• భారతీయ ఔన్నత్యానికి గర్వించడం.<br>• కళలు, సంస్కృతులలోని వైవిధ్యాన్ని ప్రశంసించడం.<br>• మంచి సాహిత్యాన్ని ఆస్వాదించడం.<br>• సామాజిక ఆస్తులను, కట్టడాలను పరిరక్షించడం.<br>• ప్రశంస, అభినందన వ్యక్తపరచడం. |

- ప్రశ్నాపత్రాలలో I, II, III, IV, V, VI రోమన్ అంకెల కింద యివ్వబడిన ప్రశ్నలు వరుసగా I భావనల అవగాహన, II చదివిన దానిపై అవగాహన మరియు చెప్పడం, III సమాచార నైపుణ్యాలు, IV కారణ, కారక సంబంధాలు, V మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన, VI ప్రశంస, సున్నితత్వం - అనే విద్యాప్రమాణాలకు చెందినవిగా ఉపాధ్యాయులు భావించి, జవాబు పత్రాలను మూల్యాంకనం చేయాలి.

# జవాబు పత్రాల మూల్యాంకనం - గ్రేడింగ్

జవాబు పత్రాలను ఉపాధ్యాయులు 5 Point Scale ప్రకారం మూల్యాంకనం చేయాలి. ఉపాధ్యాయులు ప్రతి విద్యా ప్రమాణంలోని ప్రశ్నలకు A+ / A/B+/B/C గ్రేడులను ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ గ్రేడుల విలువలు (Points) ను కింది విధంగా మనం గుర్తించుకోవాలి.

| గ్రేడు | గ్రేడు విలువ (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | విలువ |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 1 వరకు | (తప్పని సరిగా సహాయం అవసరం) Need Help | 1 |
| "B" గ్రేడు | 1.1.నుండి 2 వరకు | (పర్వాలేదు) Fair | 2 |
| "B+" గ్రేడు | 2.1 నుండి 3 వరకు | (తృప్తికరం) Good | 3 |
| "A" గ్రేడు | 3.1 నుండి 4 వరకు | (ఉన్నత ప్రగతి) Excellent | 4 |
| "A+" గ్రేడు | 4.1 నుండి 5 వరకు | (అత్యున్నత ప్రగతి) Out Standing | 5 |

జవాబులకు పై గ్రేడులను ఇవ్వాలి. అనంతరం గ్రేడుల విలువను వాటికి ఆపాదించాలి. వాటి మొత్తాన్ని ప్రశ్నల సంఖ్యచే భాగించాలి. ఫలితాన్ని బట్టి ఆ విద్యాప్రమాణంలో A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. ఒక ఉదాహరణను యిప్పుడు చూద్దాం.

ఉదా॥ భావనల అవగాహన విద్యాప్రమాణం క్రింద 3 ప్రశ్నలు ఇవ్వబడినవి అనుకుందాం. వాటికి 1, 2, 3వ ప్రశ్నలకు వరుసగా A+, B+, B గ్రేడులు వచ్చాయనుకుందాం. అపుడు ఆ విద్యాప్రమాణం గ్రేడు ఈ క్రింది విధంగా నిర్ణయించవచ్చు.

| క్ర.సం | వచ్చిన గ్రేడు | గ్రేడు విలువ | వి.ప్ర. గ్రేడు |
|---|---|---|---|
| 1 | A+ | 5 | మొత్తం గ్రేడ్ విలువ / ప్రశ్నల సంఖ్య = 10/3 = 3.33 = A గ్రేడు (3.3 అనేది 3.1 నుండి 4 మధ్య గలదు) |
| 2 | B+ | 3 | |
| 3 | B | 2 | |
| | **మొత్తం** | **10** | |

**గమనిక :** భావనల అవగాహన, పటనైపుణ్యాలు, సమాచార నైపుణ్యాలు కింద 5 అంశాలను ఇచ్చినచో ఆ ఐదింటిని కలిపి ఒకే ప్రశ్నగా భావించి A+/A/B+/B/C గ్రేడును నిర్ధారించాలి. (ఉదా॥కు ఐదూ చాలా బాగా రాస్తే A+)

**సబ్జక్టు గ్రేడు :**

పైన తెలిపిన విధంగా విద్యాప్రమాణాల వారీగా ‘‘గ్రేడు’’లు లెక్కించి, ప్రగతి పత్రంలో నమోదు చేయాలి. అన్ని విద్యాప్రమాణాల గ్రేడులకు విలువలను ఆపాదించి, మొత్తాన్ని ప్రమాణాల సంఖ్యచే భాగిస్తే ‘‘సబ్జక్టు గ్రేడు’’ వస్తుంది.

**తరగతి గ్రేడు :**

ఇలాగే అన్ని సబ్జక్టుల గ్రేడులకు విలువలను ఆపాదించి, మొత్తాన్ని సబ్జక్టులచే భాగిస్తే తరగతి గ్రేడు వస్తుంది.